క్లుప్తంగా

జనగణన చేపట్టాలి

బోట్‌క్లబ్‌: కరోనా వల్ల 2021లో వాయిదా పడిన భారతదేశ జనాభా లెక్కలను సత్వరం చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2025- 26 బడ్జెట్‌లో జనగణన బడ్జెట్‌కు తగిన నిధులు కేటాయించలేదన్నారు. దీనివల్ల పథకాల నిర్వహణ, ఉద్యోగ నియామకాలు, రుణాల కల్పనలో విద్య వైద్య సేవల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల మహిళలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా లెక్కలు లేకుంటే పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల సంఖ్య చట్ట సభల్లో రిజర్వేషన్ స్థానాలు పెరిగే అవకాశం ఉందన్నారు.

చదువుల తల్లిగా నేడు తలుపులమ్మతల్లి దర్శనం

తుని రూరల్‌: లోవ దేవస్థానంలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే తలుపులమ్మతల్లి వసంత పంచమి సందర్భంగా చదువుల తల్లి సరస్వతీదేవి అలంకరణలో దర్శనం ఇవ్వనున్నారు. సోమవారం అమ్మవారికి సరస్వతీదేవి అలంకరణ, సరస్వతీ హోమం, విశేష పూజలు ఏర్పాటు చేసినట్టు కార్యనిర్వహణ అధికారి పెన్మెత్స విశ్వనాథరాజు ఆదివారం తెలిపారు. అమ్మవారి పాదాల చెంత ఉంచి పూజలు చేసిన పెన్నులను పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశీర్వదిస్తూ విద్యార్థులకు మొదటిసారి అందజేయనున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

రూ.2.72 లక్షల ఆదాయం

వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన మూడు వేల మంది భక్తులు ఆదివారం తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకున్నట్టు ఈఓ తెలిపారు. లడ్డూ, పులిహోర ప్రసాదాలు, కాటేజీ అద్దెలు, విరాళాలు తదితర విభాగాలు నుంచి దేవస్థానానికి రూ.23.72,772 ఆదాయం లభించిందని ఈఓ విశ్వనాథరాజు తెలిపారు.

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజ్‌శాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313
కరప ఎస్ఐ	9440796557
తాళ్లరేవు ఎక్సైజు సీఐ	9440902407

సమాచారం

పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల	0884-2379480
జేఎన్‌టీయూ కళాశాల	0884-23800823
జిల్లా ఉపాధి కార్యాలయం	0884-2373270
ఐటీఐ కళాశాల	0884-2348182
ఏయూ దూరవిద్యాకేంద్ర	0884-2383788
జిల్లా రవాణాశాఖాధికారి	9154294104
జిల్లా విద్యాశాఖాధికారి	9849909104
స్కిల్ డవలప్‌మెంట్ కార్యాలయం	8500885866

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నెంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

సైరన్ మోగితే సీజ్

- అనధికార వాహనాలపై చర్యలకు రవాణా శాఖ స్పెషల్ డ్రైవ్
- పర్మిట్ల రద్దుకు సైతం అవకాశం


సైరన్ అమర్చిన వాహనం

బాలాజీచెరువు: నగరంలో పలు సందర్భాల్లో పలుచోట్ల సైరన్లు మోగించుకుంటూ రయ్యిరయ్యిన కొన్ని వాహనాలు దూసుకుపోవడం చూస్తూనే ఉన్నాం. ఆ వాహనాలు ఏ వీవీఐపీలవో, మంత్రులవో అనుకుని ముందు వెళ్లే వాహన చోదకులు పక్కకు తప్పుకోవడం కూడా కనిపిస్తుంటాయి. కానీ అనధికారికంగా సైరన్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలు సైతం వాటిలో ఉండడం గమనార్హం. ఎక్కడైనా సైరన్ మోగించుకుంటే వెళ్తున్న ఇలాంటి అనధికార వాహనాలను రవాణా శాఖ అధికారులు అపడానికి ప్రయత్నిస్తున్నపుడు కూడా ఆపకుండా పోనిస్తున్నారు. అంతే కాదు.. టోల్‌ప్లాజాల సిబ్బంది కూడా వాటిని వీవీఐపీ వాహనాలుగా భావించి పంపేస్తున్నారు. ఇలాంటివి గతంలో నామమాత్రంగా ఉండేవి. ఇప్పుడు లెక్కకు మించి ఉంటున్నాయి. ముఖ్యంగా ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం వచ్చాక మరిన్ని వాహనాలు పెరిగిపోయాయి. ఈ తరహా వాహనాలు రోజు రోజుకూ అధికమవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన రవాణా అధికారులు అనధికార సైరన్ వాహనాలపై కొరడా ఝుళిపించడానికి సన్నద్ధమవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై సైరన్లతో తిరిగే వాహనాలను పట్టేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ అనధికార సైరన్ వాహనాలను సీజ్ చేయనున్నారు. అంతేకాదు.. సంబంధిత వాహనం డ్రైవర్, యజమాని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడానికి సిద్ధమవుతున్నారు. అలాగే ఆ వాహనం పర్మిట్ కూడా తాత్కాలికంగా క్యాన్సిల్ చేస్తామని రవాణాశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తమ వాహనాలకు అనధికారికంగా ఏర్పాటు చేసిన సైరన్లు తక్షణం తొలగించుకోవాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సైరన్ అనుమతుల పరిశీలన

సైరన్లతో వెళ్లే వాహనాల నెంబర్లు ముందుగా తీసుకుంటారు. ఆ వాహనానికి సైరన్ అనుమతి ఉందో లేదో రికార్డులు పరిశీస్తారు. లేని పక్షంలో కేసు నమోదు చేస్తారు. అలాగే రవాణాశాఖ తనిఖీ సమయంలో తప్పించుకుని పోయే ప్రయత్నాలు చేస్తే పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయనున్నారు.

ఈ వాహనాలకు ఓకే..

కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంబులెన్స్, ఫైర్ ఫైటింగ్ వాహనాలు, గవర్నర్లు, కేంద్ర రాష్ట్రాల మంత్రులు, ఎంపీల కాన్వాయ్, ఇతర ముఖ్య నాయకుల భద్రత కాన్వాయ్, న్యాయమూర్తులు, పోలీస్‌శాఖ ఉన్నత అధికారులు, మోటార్ వెహికల్ శాఖ ఉన్నతాధికారులు, విధి నిర్వహణలో వెళ్లే వాహనాలకు ఈ సైరన్ అనుమతిస్తారు.

కాకినాడ రవాణాశాఖ కార్యాలయంలో నమోదైన వాహనాల సంఖ్య...

మోటార్ కార్లు	38,855
మ్యాక్సీ క్యాబ్	549
మోటార్ క్యాబ్	1185
అంబులెన్స్‌లు	180

సైరన్లకు అనుమతి ఉండాలి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల మేరకు హోదా కలిగిన అధికారిక వాహనాలకు మాత్రమే సైరన్ ఉండాలి. ఇవీ అత్యవసరం అయితే తప్ప ఇష్టానుసారంగా వినియోగించరాదు. అనధికార సైరన్ల వినియోగంపై డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటున్నాం. వాహనానికి అపరాధ రుసుము విధించడంతో పాటు అవసరమైతే సీజ్ చేస్తాం.

కె.శ్రీధర్, జిల్లా రవాణాశాఖాధికారి


తెల్లారాక.. తెలిమంచు..


గంగరాజునగర్‌లో అలముకున్న పొగమంచు

కాకినాడ రూరల్‌: మహా శివరాత్రి నాటికి చలి శివశివా అంటూ పూర్తిగా పోతుందంటారు.. రథసప్తమి నుంచి భానుడు క్రమేణా ప్రతాపం చూపుతూ ఎండలు మండిస్తారంటారు.. వారం రోజుల క్రితం రెండు రోజుల పాటు వేకువ జామునే కమ్మేసిన పొగమంచు తిరిగి ఆదివారం ఉదయం భారీగా కమ్మేసింది. ఉదయమే మంచు పెద్దగా కనిపించనప్పటికీ ఏడు గంటల సమయంలో దట్టంగా రహదారులు కనిపించినంతగా అమలుముకుంది. దీంతో వాహన చోదకులు ఆచితూచి ప్రయాణాలు చేశారు. మధ్యాహ్నం ఇందుకు భిన్నంగా వేసవికి ప్రకృతి ఆహ్వానం పలికినట్టుగా ఎండ తీవ్రత అమాంతం పెరిగిపోయింది. మార్చి నుంచి భానుడి ప్రతాపం మరింతగా ఉంటుందని పర్యావరణవేత్తలు చెప్తున్నారు.

సర్పవరంలో తిరునాళ్ల సందడి


సర్పవరంలో భావనారాయణ స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు


ప్రత్యేక అలంకరణలో భావనారాయణ స్వామి

కాకినాడ రూరల్‌: మాఘమాసం సందర్భంగా తొలి ఆదివారం సర్పవరం రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణ స్వామి ఆలయంలో తిరునాళ్ల సందడి నెలకొంది. నెల రోజులు పాటు ప్రతి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు ఆలయ ప్రాంగణంలో పాలు పొంగించి పాయసం తయారు చేసి ప్రత్యక్ష నారాయణుడు సూర్యభగవానుడికి నైవేద్యం సమర్పిస్తారు. వేలాదిగా వచ్చే భక్తుల కోసం ఆలయ ఈఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో క్యూ లైన్లతో భారీ ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వైభవంగా వేంకటేశుని కల్యాణం


ఆలయంలో పూజలు చేస్తున్న సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి దంపతులు

- ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి దంపతులు

కాకినాడ సిటీ: స్థానిక సాంబమూర్తినగర్‌లోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలలో కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మహాలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ దివ్యక్షేత్రాన్ని స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా మాఘ శుద్ధ చవితి నుంచి మాఘ శుద్ధ అష్టమి వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ద్వారంపూడి దంపతులచే పంచరాత్ర ఆగమానుసారం ఆలయ ప్రతిష్ఠాపనాచార్యులు గోపినం బాల హయగ్రీవ శేష సూర్యనారాయణాచార్యులు, ఆలయ అర్చకులు పొందూరి సీతారామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నాలుగు రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించడంతో పాటు ప్రసాద వితరణ చేయనున్నారు.

అరసవిల్లి పుణ్యక్షేత్రానికి సత్యదేవుని ప్రచార రథం

అన్నవరం: శ్రీకాకుళం జిల్లా అరసవిల్లిలోని సూర్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మంగళవారం జరుగనున్న రథసప్తమి ఉత్సవాలకు అన్నవరంలోని సత్యదేవుని ప్రచార రథం బయలుదేరింది. సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో ఈ రథం ఆదివారం సాయంత్రానికి అరసవిల్లి చేరుకుంటుంది. ఈ రథం సోమ, మంగళవారాల్లో అక్కడే ఉండి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనంతోపాటు సత్యదేవుని ప్రసాదం కూడా భక్తులకు పంపిణీ చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

రేపు సూర్యనారాయణ మూర్తి కల్యాణం


పంచారామ క్షేత్రంలో సూర్యనారాయణమూర్తి

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రమైన కుమారారామభీమేశ్వర స్వామి ఆలయంలోని సూర్యనారాయణమూర్తి ఆలయంలో మంగళవారం స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నారు. మాఘ మాసంలో వచ్చే రథ సప్తమిని స్వామి వారి జన్మ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఉదయం స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, పట్టు వస్త్రాలు, పూలతో అలంకరణ కార్యక్రమం ఉంటుందని ఈఓ బళ్ల నీలకంఠం తెలిపారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, భక్త కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కల్యాణం జరుగుతాయని వివరించారు. భక్త సంఘం నాయకుడు బిక్కిన సాయి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కల్యాణం జరుగుతుందని వివరించారు. అదే విధంగా స్థానిక ఐదు తూముల వద్ద ఉన్న అన్నపూర్ణ సమేత రామ లింగేశ్వరస్వామి ఆలయంలో సూర్యనారాయణమూర్తి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు పరమానందగిరి స్వామి చెప్పారు.

నేడు సరస్వతీదేవికి పూజలు

క్షేత్రంలో సరస్వతి ఆలయం వద్ద వసంత పంచమిని పురస్కరించుకొని విద్యార్థులచే సరస్వతి పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం తెలిపారు. సోమవారం ఉదయం 8.30 నిమిషాలకు జరిగే ఈ పూజలకు దాతల సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, సరస్వతీ దేవి ఫోటోలు అందజేయడం జరుగుతుందన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

పిఠాపురం: స్థానిక అనఘా దత్త క్షేత్రంలో ఆదివారం గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించింది. పిఠాపురానికి చెందిన శృతిలయ సంగీత కూచిపూడి నాట్యాలయ పదో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రాగ సాగర అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని జనసేన ఇన్‌చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ప్రారంభించగా కళాకారులు అబ్బురపరిచే రీతిలో నృత్యాలు చేసి ప్రేక్షకులను అలరించారు.

వారంతా నా శిష్యులు కావడం గర్వకారణం


బాబూరావును సత్కరిస్తున్న శిష్యులు

- తైక్వాండో గురువు బాబూరావు

నాగమల్లితోట జంక్షన్‌: టైక్వాండో ద్వారా లక్షలాది మంది మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందే అవకాశం తన శిష్యులు ద్వారా లభించడం తనకు గర్వంగా ఉందని టైక్వాండో క్రీడను భారతదేశానికి పరిచయం చేసిన సెవెన్ డెన్ మాస్టర్ కేవీ బాబూరావు పేర్కొన్నారు. స్థానిక శ్రీనగర్ ఎఎఫ్ఎంసి స్కూల్‌లో టైక్వాండో తరగతులకు ఆదివారం గ్రాండ్ మాస్టర్ కేవీ బాబూరావు హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి అర్జునరావు అధ్యక్షత వహించగా బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ తాను వేసిన బీజం ద్వారా నేడు దేశవ్యాప్తంగా వేల మంది గురువులు మార్షల్ ఆర్ట్స్ తరగతులు నిర్వహించి లక్షల మందికి టైక్వాండో శిక్షణ ఇవ్వడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. అర్జునరావు మాట్లాడుతూ తాను బాబురావు శిష్యుడు కావడం తన పూర్వజన్మసుకృతమన్నారు. అనంతరం బాబురావును తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అర్జునరావు, నాయకులు సత్యనారాయణ, తులసి, కేవీ సత్యనారాయణ, అభిషేక్, చైతన్య, తేజ త్రిమూర్తులు ఘనంగా సత్కరించారు. అదే విధంగా చిన్నారులు పూలమాలలు వేసి సత్కరించి ఫొటోలు తీయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టైక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు.

చిత్తడి నేలలతో చింత లేని జీవితం

- జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బాలాజీచెరువు: చిత్తడి నేలలను రక్షిస్తే చింత లేకుండా జీవించవచ్చని జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్ పేర్కొన్నారు. స్థానిక జగన్నాథపురం బీఆర్ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ చిత్తడి నేలలు జీవ వైవిధ్యం, పర్యావరణాన్ని కాపాడటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఎన్నో జీవరాశులకు, మొక్కలకు చిత్తడి నేలలు ఆవాసంగా ఉంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ నీటి వనరులకు, మంచి నీటికి మూలాలుగా ఉన్న చిత్తడి నేలలు భూమి ఉపరితలం నుంచి వ్యర్థాలను వడబోస్తాయన్నారు. బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ మాట్లాడుతూ మడ అడవుల నుంచి తుపానుల నుంచి సముద్ర తీర ప్రాంతాలకు రక్షణ ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కో-ఆర్డినేటర్ కేసరి శ్రీనివాసరావు, జయశ్రీ, మహేశ్వరరావు, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఏపీలో ఉద్యోగులకు రూ.25 వేల కోట్ల బకాయిలు

- తక్షణం ఒక డీఏ ఇవ్వాలి
- సమస్యలపై ఉన్నత స్థాయి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ

కాకినాడ సిటీ: దేశ చరిత్రలోనే మన రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగులకు రూ.25 వేల కోట్ల బకాయిలున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. కాకినాడ అంబేద్కర్ భవన్‌లో ఆదివారం జరిగిన సంఘం కాకినాడ జిల్లా మూడో కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ, ప్రతి నెలా ఉద్యోగులకు సుమారు రూ.6,500 కోట్ల వేతనాలు చెల్లించాలని, దీంతో పాటు పలు బెనిఫిట్లు చెల్లించాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తమకు పూర్తిగా అవగాహన ఉన్నందువల్ల బకాయి పడిన మూడు డీఏల్లో తక్షణం ఒకటి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు ప్రతి నెలా వేతనం ఇచ్చేలా చెల్లింపులపై చట్టబద్ధత చేయాలని కోరారు. అలాగే 14వ వేతన సవరణ అధ్యయన కమిషన్‌ను రిటైర్డ్ హైకోర్టు జడ్జి నేతృత్వంలో నియమించాలన్నారు. ఎప్పటి నుంచో ఉన్న సర్వీస్ నిబంధనలను మార్చేలా చట్ట సవరణ చేయాలని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్, కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవీఎస్ఎన్ జగన్నాథం, జ్యోతుల రాంబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జాగరణ వేళ జాగ్రత్త సుమా!

- వంతెన నిర్మించి రెయిలింగ్ మరిచారు
- మట్టితో వంతెన అప్రోచ్ రోడ్డు
- ప్రమాదకరంగా పంచారామ క్షేత్రానికి మార్గం
- భక్తులు అదుపు తప్పి పడే ప్రమాదం



రెయిలింగ్ లేని గోదావరి కాలువ వంతెన అప్రోచ్ రోడ్డు. (అంతర చిత్రం) మట్టి అప్రోచ్ రోడ్డుతో పైకి లేచి పోతున్న ధూళి

సామర్లకోట: స్థానిక గోదావరి కాలువకు ఆవలివైపు ఉన్న పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి అమ్మవారి ఆలయానికి చేరాలంటే సుమారు 150 ఏళ్ల క్రితం ఆంగ్లేయులు నిర్మించిన వారధే నేటికీ దిక్కవుతోంది. అది శిథిలావస్థకు చేరి కొత్త వంతెన నిర్మాణమైనా ముగింపు పనులు జరగక జాప్యం అవుతోంది. 2016 జూన్ నెలలో శంకుస్థాపన వంతెన నిర్మించి రెయిలింగ్ పనులు వదిలేశారు. వంతెనపై రాక పోకలు సాగించడానికి మట్టితో అప్రోచ్ రోడ్లు వేయడంతో భారీ వాహనాలు రాక పోకలు సాగే సమయంలో ద్విచక్రవాహన చోదకులు, పాదచారులు ఆ ఎర్రమట్టితో ఇబ్బంది పడుతున్నారు. మామూలు రోజుల్లో పరవాలేదు కానీ మహా శివరాత్రి రోజుల్లో పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.

24 నుంచి ఉత్సవాలు

ఈనెల 24 నుంచి పంచారామ క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయానికి భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తప్పేలా లేదు. వంతెనకు గోదావరి కాలువకు ఇరువైపులా రెయిలింగ్ లేకపోవడం వల్ల ఆ మార్గంలో ఇంతకు ముందు వెళ్లనివారు కొత్త కావడం వల్ల అజాగ్రత్తగా నడిచి ప్రమాదాలపాలయ్యే అవకాశం లేకపోలేదు. స్థానికులు పంచారామ క్షేత్రం ముఖద్వారం వద్ద ఉన్న ఇనుప వంతెన, మాండవ్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఉన్న కాలిబాట వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తారు కాబట్టి ప్రమాదం లేదు.

అప్రోచ్‌కు రెయిలింగ్ నిర్మించాలి



గోదావరి కాలువపై నూతనంగా నిర్మించిన వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతో పాటు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేయాలి. కనీసం తారు రోడ్డు పనులు ప్రారంభించాలి.

– నేతల హరిబాబు, కౌన్సిలర్, సామర్లకోట

కర్రలతో రెయిలింగ్ ఏర్పాటు చేస్తాం



భక్తులకు ఇబ్బంది లేకుండా అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా కర్రలతో రెయిలింగ్ ఏర్పాటు చేస్తాం. దాంతో వాహన చోదకులు రెయిలింగ్ లేదని గుర్తించే అవకాశం ఉంది. మహాశివరాత్రి ఉత్సవాల సమావేశంలో మట్టి రోడ్డుపై వాటరింగ్ చేసేలా మున్సిపల్ అధికారులకు సూచనలు ఇస్తాం. ఇప్పటికే ఇనుప వంతెనపై మరమ్మతులు పూర్తి చేశాం.

– బళ్ల నీలకంఠం, పంచారామ క్షేత్ర ఈఓ, సామర్లకోట

నిబంధనలు పాటించకుంటే చర్యలు

- సివిల్ సప్లైస్ డీఎస్ఓ ప్రసన్న లక్ష్మి
- పెట్రోలు బంకు తనిఖీ


అమీనాబాదులోని హెచ్‌పీ పెట్రోలు బంకును తనిఖీ చేస్తున్న అధికారులు

కొత్తపల్లి: పెట్రోలు బంకు యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ డీఎస్ఓ ప్రసన్న లక్ష్మి అన్నారు. కల్తీ డీజిల్ విక్రయిస్తున్నారని మత్స్యకారులు ఆందోళన చేయడంపై ఉప్పాడ-కోనపాపపేట బీచ్‌రోడ్డులో అమీనాబాద్ వద్ద ఉన్న శ్రీ రాఘవేంద్రా హెచ్‌పీ పెట్రోలు బంకును ఆదివారం అధికారులు తనిఖీ చేశారు. పెట్రోలు, డీజిల్ నిల్వ, వాటి రికార్డులు, నాణ్యతను పరిశీలించి కొలతలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు పత్రికలలో ప్రచురితమైన కథనాలతో ఈ పెట్రోలు బంకును తనిఖీ చేయడం జరిగిందన్నారు. నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఆమె వెంట మమత ఉన్నారు.